# 20

# యిర్మీయా, విలాపవాక్యములు: విలపించు ప్రవక్త

**చదువవలసిన అధ్యాయాలు:** యిర్మీయా 1, 3, 6, 7, 9, 20, 23, 25, 26, 28, 29, 31, 32, 36-44, 52; విలాపవాక్యములు 1.

**శీర్షికలు**

యిర్మీయా గ్రంథం రచయిత పేరున పిలువబడింది (యిర్మీయా 1:1). ఈ పేరుకు పలు అర్థాలున్నాయి. వాటిలో "యెహోవా స్థాపించును," "యెహోవా నియమించును" అనేవి చేర్చబడతాయి.

"విలాపము" అంటే "ఏడ్చుట" అని అర్థం. తీర్చలేని నష్టం కలిగినప్పుడు ఓదార్చ డానికి వీలుకాని దుఃఖాన్ని పొందిన ఒకడిని గురించి ఆలోచించు - ఆ మాట యొక్క ఫీలింగ్‌ను గ్రహించవచ్చు. మన ఆలోచనలోని "విలాపము" యెరూషలేము నాశనానికి సంబంధించింది (విలాపవాక్యములు 1:1; 5:22).

**పూర్వ చరిత్ర**

పరదేశపు అధికారం యెరూషలేమును, యూదాను నాశనం చేయడానికి భయపెడు తున్నప్పుడు, యెషయావలె, యిర్మీయా కూడ దక్షిణ రాజ్యమైన యూదాలో పని చేశాడు. యెషయావలె కాక, యెరూషలేము నాశనాన్ని, ప్రజలను చెరలోనికి కొనిపోబడడాన్ని యిర్మీయా ఆపలేకపోయాడు. యిర్మీయా కాలానికి జనుల హృదయం కఠినమైపోయింది, దేవుని ఓదార్పు సన్నగిల్లింది.

యిర్మీయా పరిచర్య అయిదారు రాజుల కాలంవరకు కొనసాగింది. అతని పరిచర్య యోషీయా కాలంలో ఆరంభమయ్యింది. అది సంస్కరణల కాలం. అయినా, ఆ సంస్కరణలు ఎక్కువ కాలం కొనసాగలేదు. రాజ్యం త్వరగా క్షీణించిపోయింది, యిర్మీయా ప్రయాసలు ఫలించలేదు. ప్రత్యేకించి గుర్తించవలసిందేమంటే, బబులోను చెర 70 సంవత్సరాలు కొనసాగుతుందనే యిర్మీయా ప్రవచనం (25:11; 29:10). (క్రీ.పూ. 605లో తొలిసారి చెరగొనిపోయిన జనులతో 70 సంవత్సరాలు ఆరంభమౌతాయి గాని, క్రీ.పూ. 596లో యెరూషలేము నాశనముతో కాదు అని గమనించు.)

నాశనం తప్పదు అని తేటపడినప్పుడు, బబులోనీయులకు లోబడియుండుడని యిర్మీయా నాయకులను అర్థించాడు - తాము పాత్రులైయున్న శిక్షను అంగీకరించుడని కోరాడు. ఈ విధంగా యెరూషలేము విడిచిపెట్టబడుతుందన్నాడు. ఆలాటి సందేశాన్ని

యిచ్చినందుకు యిర్మీయాను దేశద్రోహిగా వారు ముద్రించారు.

దావీదుతో చేర్చి, పాత నిబంధనలోని ఏ పాత్రకంటెను అధికంగా యిర్మీయా జీవిత గాథకు సంబంధించిన సమాచారం యివ్వబడింది; అయినా మనలో ఎక్కువ మందికి అతని గూర్చి బహు తక్కువగా తెలుసు. ఫలితముకొరకు తప్ప అతని రచనలు కాలక్రమానుసారంగా పొందుపరచబడలేదు. అవి చదవడానికి కష్టంగా ఉంటాయి. సహాయం చేయడానికి వీలుగా, ఈ క్రింది అవుట్‌లైన్స్ కాలక్రమానుసారంగా పొందుపరచ బడ్డాయి.

విలాపవాక్యములు యిర్మీయాచే వ్రాయబడినట్టు యూదుల పారంపర్యం అంటుంది. అంతరంగ రుజువులు దానితో ఏకీభవిస్తాయి. సెప్టూజెంటులో యిర్మీయా, విలాప వాక్యములు ఏక గ్రంథంగా ఉంటుంది.

**అవుట్‌లైన్స్**

**యిర్మీయా**

I. యోషీయా ఏలుబడి కాలంలో (1–12).

II. తీర్మానింపబడలేని కాలంలో: ప్రవచనాలు సింబల్స్‌లో (13:20).

III. యెహోయహాజు ఏలుబడి కాలంలో (ఏదీ ప్రత్యేకించి ఈ కాలానికి ఆరోపింపబడలేదు).

IV. యెహోయాకీము ఏలుబడి కాలంలో.
   A. ఏలుబడి ఆరంభంలో – యిర్మీయా ప్రయత్నించాడు (26).
   B. ఏలుబడి నాల్గవ సంవత్సరం – బబులోను సమీపిస్తుంది (25).
   C. నాల్గవ సంవత్సరంలోనే – రాజు గ్రంథాన్ని కాల్చివేస్తాడు (36).
   D. నాల్గవ సంవత్సరంలోనే – వెంట వచ్చే పని (45, 46).
   E. ఏలుబడి కాలంలో – రేకాబీయుల మాదిరి (35).

V. యెహోయాకీను ఏలుబడి కాలం. (ఈ కాలానికి ప్రత్యేకించి ఏదీ ఆరోపింప బడలేదు; ఈ కాలంలో కొన్ని సింబాలిక్ ప్రవచనాలు జరుగవచ్చు).

VI. సిద్కియా ఏలుబడి కాలంలో.
   A. సిద్కియా ఏలుబడి ఆరంభంలో; యిర్మీయా కాడి, ఉత్తరం, పాట (27–31).
   B. యెరూషలేము నాశనానికి 7 సంవత్సరాల ముందు; బబులోను పతనం గూర్చిన ఒక రెఫరెన్సు (50, 51).

C. ముట్టడి ఆరంభం (21–24).

D. సిద్కియా ఏలుబడిలో పదో సంవత్సరం; యిర్మీయా చెరసాలలో (32–34).

E. తొమ్మిదినుండి పదకొండవ సంవత్సరంవరకు: ముట్టడి, యెరూషలేము కాల్చివేయబడింది (37–39).

VII. చెర కాలంలో (40–44).

VIII. నిర్ణయం చేయబడనొల్లని కాలం: యితర దేశాలకు విరోధంగా ప్రవచనాలు (47–49).

IX. చివరి రివ్యూ (52).

**విలాపవాక్యములు**

I. దుష్టత్వపు విధానం – మార్గం (1).

II. దేవుని ఉగ్రత (2).

III. దుఃఖము యొక్క భారము (3).

IV. సహాయం కొరకైన అవసరత (4).

V. శిథిలావస్థ యొక్క విచారణ (5).

**యిర్మీయా, విలాపవాక్యములనుండి పాఠాలు**

"నిజమైన మనుష్యులు" ఏడ్చుదురా? మన ప్రభువు విలపించారు (లూకా 19:41; యోహాను 11:35). యిర్మీయా "విలపించు ప్రవక్తగా" తెలియబడ్డాడు (యిర్మీయా 9:1), కాని అతడు తన నిమిత్తము విలపించలేదు. తన ప్రజల యొక్క నశించిన స్థితిని గూర్చి ఏడ్చాడు. ఏడ్వడం బలహీనతయని కొందరు తలంచుతారు, కాని యిర్మీయా బలహీనుడు కాడు. మన పనికి శాశ్వతమైన ఏ ఫలితాలు చూడకుండగనే నలభైకంటె ఎక్కువ సంవత్సరాలు మనలో ఎందరు విడువని ప్రయత్నంలో ఉండగలరు? నిజమైన మనుష్యులు సున్నితంగా ఉంటారు; వారు ఏడ్వగలరు.

మనం వినేదానికంటె చూచేదాన్ని ఎక్కువగా గుర్తుంచుకుంటాం. యిర్మీయా గ్రంథం ఎక్కువ ఉద్దేశపూర్వకమైన – దాచిపెట్టిన నడికట్టు (13), కుమ్మరి, మన్ను (18), పగులగొట్టబడిన కూజా (19), కాడిని ధరించుట (27, 28), సందేశాన్ని రాతికి కట్టి యూఫ్రటీసులో పారవేయడం (51) లాటి పాఠాలతో యిర్మీయా నిండింది. మనం

ఏమి చెప్పుతున్నామో దాన్ని జనులు చూడడానికి మనకు దృశ్య సాధనాలు ఉండాలి.

క్రొత్త నిబంధనను గూర్చి యిర్మీయా ప్రతిపాదన ప్రాముఖ్యమైయ్యింది (31:31–34). పాత నిబంధన తాత్కాలికమైన నిబంధన అది ఎత్తివేయబడవలసియుంది. హెబ్రీయులకు 8:6–13 యిర్మీయా 31ని కోట్ చేస్తుంది. మొదటి నిబంధన స్థానంలో క్రీస్తుయేసునందు చేయబడిన క్రొత్త నిబంధన ఉంచబడింది.

యిర్మీయాలో మెస్సీయాకు పలు రెఫరెన్సులు చేయబడ్డాయి (యిర్మీయా 31:15; మత్తయి 2:16–18తో పోల్చు). మెస్సీయాకు ఉపయోగింపబడిన "చిగురు" అనే యిర్మీయా రెఫరెన్సును ప్రత్యేకంగా గమనించు (యిర్మీయా 23:5, 6; 33:14–18). ప్రజలు యేసును చూచినప్పుడు, వారు యిర్మీయాను గూర్చి తలంచారు (మత్తయి 16:14).

---

## అపారమయిన భంగము (యిర్మీయా)

విజయాన్ని నీవు ఎలా కొలతవేస్తావు – సాధనలవలననా, లక్ష్యాలను చేరడంవలననా, ప్రజాభిమానంవలననా, జీవితాన్ని ఎంజాయ్ చేయడంవలననా? దాదాపు నీవు పేర్కొనే ఏ ప్రమాణంవలన చూచినా యిర్మీయా భంగమైనవాడే. అతడు అపారమైన *భంగమైయున్నాడు.*

అయిదుగురు రాజుల క్రింద (యోషీయా, యెహోయహాజు, యెహోయాకీము, యెహోయాకీను, సిద్కియా అనే) యిర్మీయా 40 సంవత్సరాలకు పైగా ఒక గవర్నరు క్రింద పని చేశాడు. ఈ కాలంలో ప్రవక్త ఏమి చేశాడో గ్రంథాన్ని తెరచి చూద్దాం.

I. యిర్మీయా ఎదుర్కొనవలసినది.
  A. అతని పిలుపు (1:4–10).
  B. అతని సందేశం.
    1. యోషీయా దినాల్లో అతడు ఆరంభించి "దేవునినుండి వారు తొలిగిపోయారు [3:12, 13, 22; 8:5]. మీరు మారుమనస్సు పొందాలి, అది పైపైకి మాత్రమే అయ్యుండకూడదు; అది హృదయపూర్వకమైనదైయుండాలి [3:10; 4:4], మీరు అలా చేస్తే, మీకు నిరీక్షణ ఉంటుంది" (26:3) అని అతడు తెలిపాడు. మేలైన దినం, మరియు క్రొత్త నిబంధనను గూర్చి అతడు పలికాడు.
    2. ఎరుకైన లేఖన భాగాలు: 6:16; 10:23; 17:9.
    3. సమయం గడచిపోయేకొలది, దేవుని ఓరిమి తగ్గిపోతున్నట్టును, శిక్ష తప్పదు అన్నట్టును అతడు ప్రకటించవలసి వచ్చింది (2 దినవృత్తాంతములు 36:16). వారికి ఏమి రాబోతుందో దాన్ని పొందడానికి వారు సిద్ధిపడవలసియుంది. "*Magor-missabib*"![1]

4. చివరకు బబులోను మీదికి వచ్చినప్పుడు, జనులకు ఉండే ఒకే నిరీక్షణ – వారి జీవితాలను పట్టణాన్ని కాపాడుకొనడానికి, లోబరచుకొనడమే శరణ్యం (38:2, 17).

C. ఈ సందేశం అనేక విధాలుగా చెప్పబడింది:
   1. ప్రకటన.
   2. రచన (16:2; 30:2).
   3. ప్రదర్శన పాఠాలు (నోట్సు చూడు). ఈ పాఠాలకొరకు యితరమైనవి చెప్పబడ్డాయి.

II. యిర్మీయా భంగం.

A. ప్రజలు మారుమనస్సు పొందారా? అతడు వారి ప్రాణాలను, పట్టణాన్ని కాపాడగలిగాడా? లేదు.
   1. వారు ఆలకించలేదు (25:3).
   2. 40 సంవత్సరాలకు పైగా ప్రకటించిన తరువాత, ఒకనాటి రమ్యమైన పట్టణం శిథిలాల పొగలో కన్పించింది (39:6–8; 52:3–23; 2 దినవృత్తాంతములు 36:18, 19)!

B. తాను చేయ ప్రయత్నించినదానికి అతడు అభినందించబడ్డాడా? లేదు. అతడు ప్రజలచేత, యాజకులచేత, (అబద్ధ) ప్రవక్తలచేత, రాజ కుమారులచేత వ్యతిరేకించబడ్డాడు.
   1. వారతని భయపెట్టారు (26:8నుండి.).
   2. వారతని ఎగతాళి చేశారు (18:18; 20:7).
   3. వారతని కొట్టారు (20:2).
   4. అతని కదలికలను అరికట్టారు (36:5).
   5. అతని సందేశాన్ని కాల్చివేశారు (36).
   6. బహిరంగంగా బండకొయ్యకు బిగించారు (20:2).
   7. సంవత్సరాల తరబడి అతని చెరసాలు పాలుచేశారు (32:2, 3; 37:15, 21).
   8. అతడు చచ్చిపోయేటట్లు చీకటి కొట్టడిలో వేశారు (38).

C. అతడు ఆనందంగా ఉన్నాడా? లేదు.
   1. ఇంతకు అతడు ప్రకటించడానికే కోరుకోలేదు – అతడు కొనసాగింప తలచుకోలేదు.
   2. దేవునికి అతడు ఫిర్యాదు చేశాడు. గ్రంథంలో కనీసం అయిదు ఫిర్యాదు భాగాలు కన్పిస్తాయి (అధ్యాయాలు 11, 12, 15, 17, 18, మరియు 20).
   3. “విలపించు ప్రవక్తగా” అతడు తెలియబడ్డాడు (9:1, 10; 14:17; విలాపవాక్యములు 1–5).

III. అపారమయిన భంగము.

A. ఇంత జరిగినా అతడు వెళ్లిపోలేదు. నలువది సంవత్సరాలనుండి దినము తప్పక పనిని విశ్వాసంతో చేశాడు (20:9).

B. మనకు ఈ సందేశం కావాలి (ప్రకటన 2:10 చూడు).

ముగింపు

విజయాన్ని దేవుడు ఆనందమో, ప్రజాభిమానమో అనేవాటిమీద గాక, నమ్మకంగా ఆయనను సేవించడంలో తుల తూస్తాడు.

---

సూచన

[1]"Magor-missabib" హెబ్రీ పదం గ్రంథంలో 5 సార్లు కన్పిస్తుంది. దీనికి అర్థం "అన్నివైపులనుండి భయం."